# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

పిల్లి అప్పారావు, పిల్లి పాపారావు శ్యామలాపురంలో చిన్నపాటి రైతులు, అన్నదమ్ములు. తండ్రి పోయాక వచ్చిన పది ఎకరాల పొలం చెరొక ఐదెకరాలు పంచుకున్నారు. ఒక్కగానొక్క చెల్లెలు సావిత్రి, తనకు ఒక ఎకరమైనా ఇవ్వమని ఏడ్చి మొత్తుకున్నా ససేమిరా అన్నారు.పైగా 'నీ పెళ్ళికి పదివేలు కట్నం యిచ్చి, పదివేలు ఖర్చుచేసి పెళ్ళిచేసాం. ఆ అప్పు తీరేసరికి మా తల ప్రాణం తోకలోకి వచ్చింది' అని నిష్ఠూరాలాడారు.



# రెండు పిల్లులు - ఒక కోతి

-వాణిశ్రీ

సావిత్రి దురదృష్టంవల్ల ఒక కూతురు పుట్టాక భర్త పాముకాటుకు బలై చని పోయాడు. ఉన్న రెండెకరాల పొలంలో కూరగాయలు పండించి, టౌన్లో కూర గాయల మార్కెట్‌కి తీసుకెళ్లి అమ్ముకుంటూ కూతురు ధనలక్ష్మిని పెంచి పెద్ద చేసింది.

ధనలక్ష్మి పద్దెనిమిది నిండుతూ వుండాగానే సావిత్రికి దిగులు మొదలైంది. దీని పెళ్ళి ఎట్లా చెయ్యాలి? అని.


పెద్దన్న కొడుకు సత్యానికి చేసుకోమని పిల్లి అప్పారావుని అడిగింది.

అప్పారావు చెల్లెల్ని పురుగును చూసినట్లు చూశాడు.

"మావాడికి ఏభైవేలు కట్నం ఇస్తామనీ, బైక్ కొనిస్తామనీ తిరుగుతున్నారు తెలుసా?" అని హేళన చేశాడు.

అంతేకాదు "నీకు తగిన గంతకు బొంత వెతుక్కో. మాకు చేతనైన సాయం చేస్తాం" అన్నాడు.

సావిత్రి కన్నీళ్లు తుడుచుకుంటూ వెళ్ళిపోయింది.




"మా బాగా చెప్పావయ్యా!" అని మొగుణ్ణి మెచ్చుకుంది అప్పారావు పెళ్ళాం.

చిన్నన్న పిల్లి పాపారావుని గూడా అడిగింది.

"ధనలక్ష్మిని నీ కొడుక్కి చేసుకో అన్నా! అది నీ ఇంటి కోడలైతే కలిసి వస్తుంది. దాని చేతిలో ఎప్పుడూ డబ్బు ఆడుతూ వుంటుందని శాస్త్రులు చెప్పాడు" అన్నది.

"డబ్బులేవో నీ ఇంట్లో వుండగా ఆడడం లేదా? నా చెవిలో పువ్వులు పెట్ట మాక" అన్నాడు.

విషయం తెలిసిన వూళ్ళోవాళ్ళు పిల్లి బ్రదర్స్‌ని తెగ తిట్టారు.

"తల చెడిన చెల్లెలుకి సాయం చేయని వీళ్ళేం అన్నలు, దున్నలు కాని" అన్నారు.

"నా తలరాత ఏం చేస్తాం?" అనుకుని విచారించింది సావిత్రి.

* * *

ధనలక్ష్మికి గవర్నమెంట్ వుద్యోగం వచ్చిందనే వార్త శ్యామలాపురంలో తాటాకు మంటలా వ్యాపించింది.

సావిత్రి సంతోషానికి పట్టపగ్గాలు లేవు.

అప్పుడెప్పుడో ధనలక్ష్మి ఎ.యన్.యమ్ కోర్స్ చేసింది. ఇప్పుడు గవర్న మెంట్ హాస్పిటల్లో వుద్యోగం వచ్చింది. ఈ దేశంలో లంచం లేకుండా వుద్యోగం రావడం అదృష్టమే.

ధనలక్ష్మి అదృష్టానికి అంతా పొగిడారు. నెలకు ఐదువేలు జీతం అంటే మాటలా?

పది ఎకరాల ఆసామికి గూడా అంత ఆదాయం లేదు మరి. సంవత్సరం పొడుగునా రెక్కలు ముక్కలు చేసుకున్నా మిగులుతుందో తగులుతుందో తెలీని పరిస్థితి రైతుది.

ధనలక్ష్మి ఆటోలో టౌన్‌కెళ్ళి మళ్ళీ దర్జాగా వూళ్ళోకి వస్తోంది. నెల నెలా జీతం తెచ్చుకుంటూ వేషం, భాష మార్చేసింది.

పిల్లి బ్రదర్స్ ఆలోచనలో పడిపోయారు. మేనకోడలు కోడలైతే పది ఎక రాల పొలంతో సమానం అని లెక్కలేసుకున్నారు. ముందుగా పిల్లి అప్పారావు భార్యని చెల్లెలి దగ్గరికి రాయబారం పంపి ఒక రాయి విసిరాడు.

"మీ అన్నయ్యకు బొత్తిగా బుర్రలేదు. ధనాన్ని కోడలుగా చేసుకుందామని ఎప్పట్నుంచో పోరుతున్నాను. వింటేగా, ధనం ముఖంలో లక్ష్మీకళ కొట్టొచ్చి నట్లు కనిపిస్తున్నదని చెప్తూనే వున్నాను. మా సత్యానికి గూడా ఇష్టమే. ఏమం టావు?" అంది అప్పారావు భార్య.

"దానికి అప్పుడే పెళ్ళేంటి వదినా? ఇప్పుడేగా వుద్యోగం వచ్చింది. చూద్దాం" అని దాటవేసింది సావిత్రి.

తన అన్న చెల్లెలి దగ్గరకు వదినను రాయబారం పంపాడని తెలిసిన పిల్లి అప్పారావు గంతులేశాడు. తనుగూడా భార్యను పంపాడు కేజీ స్వీట్ పాకెట్ యిచ్చి.

"దానికి ఇప్పుడేగా వుద్యోగం వచ్చింది. ఖాయం కావాలిగా. ధనంగూడా అప్పుడే చేసుకోనంటోంది వదినా!" అన్నది సావిత్రి తెలివిగా.

అదుగో ఇదుగో అని సంవత్సరం గడిచింది.

సావిత్రికి అన్నల నుంచి వత్తిడి ఎక్కువైంది. రాకపోకలు ముమ్మరమ య్యాయి.

ఎండ తగిలిన ఐస్ గడ్డలా కరిగిపోయింది సావిత్రి. ఎంతైనా రక్త సంబంధం కదా?

ఇద్దరు మేనల్లుళ్ళూ యోగ్యులే. అంతో ఇంతో చదువుకుని బుద్ధిగా వ్యవ సాయం చేసుకుంటున్నారు.

ధర్మ సంకటంలో ఇరుక్కుంది సావిత్రి.

పెద్దన్న కొడుకుని అల్లుడు చేసుకోవాలా? లేక చిన్నన్న కొడుక్కి పిల్లని వ్వాలా? అని.

"ఏమే! పెద్ద మావయ్య కొడుకు సత్యాన్ని చేసుకుంటావా? చిన్న మావయ్య కొడుకు ప్రసాదుని చేసుకుంటావా?" అని కూతుర్ని అడిగింది.

"నీ ఇష్టం" అని తేల్చేసింది ధనలక్ష్మి.

సావిత్రి తేలిగ్గా వూపిరి పీల్చుకుంది. ఈ రోజుల్లో చదువుకునే పిల్లలే ప్రేమా, దోమా అని వెర్రి వేషాలేస్తున్నారు. తన కూతురు వుద్యోగం చేస్తున్నా బుద్ధిగా వుంది.

కాబోయే భర్త ఎంపిక తనకే వదిలింది.

సావిత్రికి గర్వం కలిగింది. అదే సమయంలో కూతురి పెళ్ళి చిక్కు సమస్యగా తోచింది.

ఊళ్ళో వాళ్ళుగూడా కొందరు పెద్దన్న కొడుకును అల్లుడుగా చేసుకోమనీ, మరికొందరు చిన్నన్న కొడుక్కి పిల్లనివ్వమనీ సిఫార్సులు చేయసాగారు.

"సత్యం చాలా తెలివైన వాడే సావిత్రీ! రెండెకరాలలో పత్తి, రెండెకరాలలో మిర్చి వేశాడు. ఎకరంలో వంగతోట విరగ్గాసింది. పత్తికి రేటు లేకపోయినా మిర్చిలో రెండింతలు లాభం వచ్చింది. వంకాయలు సంవత్సరం పొడుగునా కాస్తూనే వున్నాయి. మీ అన్నకి డబ్బులే డబ్బులు. మీ వదిన మళ్ళీ రెండు జతలు గాజులు చేయించుకుంది" అంది ఆ వీధిలోనే వుండే వెంకాయమ్మ.

"మా అన్న ఎన్ని కిలోలు మిరపకాయలు ఇచ్చాడేంటి?" అనబోయి తమాయించుకుంది సావిత్రి.

"ఏం కోడలా! నీ కూతుర్ని ఎవరికిస్తున్నావ్? ప్రసాదుకివ్వరాదూ? నీకు తెలుసా కొత్త ట్రాక్టర్ కొన్నాడు. పొలంలో బోర్ వేయించాడు. బాగానే డబ్బున్నట్లుంది" అన్నాడు ఆదినారాయణనే ముసలాయన.

సావిత్రి నవ్వి వూరుకుంది.

ఇట్లా వూళ్ళోవాళ్ళు కొందరు సత్యాన్ని, కొందరు ప్రసాదునీ అల్లుడిగా చేసుకోమని రికమండేషన్లు చేస్తూ సావిత్రిని మరింత అయోమయంలో పడేశారు.

చెల్లెలి కూతుర్ని కోడలుగా చేసుకునే విషయంలో అప్పారావు, పాపారావు ఘర్షణ పడ్డారు.

మిర్చి అమ్మడానికి గుంటూరు మార్కెట్ యార్డుకెళ్ళినప్పుడు అప్పారావు తమ్ముడిని పట్టుకుని దులిపేశాడు.

"ఏరా! పెద్దాడినన్న గౌరవం లేదా నీకు? ధనాన్ని మా సత్యానికివ్వమని ముందుగా అడిగింది మీ వదిన. కావాలంటే సావిత్రిని అడుగు. ఆ సంగతి తెలిసిగూడా నువ్వు ధనాన్ని మీవాడికివ్వమని అడగడానికి నీ పెళ్ళాన్ని పంపిస్తావా? సిగ్గు లేదా?" అన్నాడు.

పాపారావుకి కోపం వచ్చింది.

"సంబంధం మాట్లాడుకోడానికి పెద్దా చిన్నా ఏంది? మహా చెప్పొచ్చావులే. అంతగా చెల్లెలి కూతుర్ని కోడలుగా చేసుకోవాలనుకున్నోడివి సావిత్రి వచ్చి బ్రతిమిలాడినప్పుడు చేసుకోలేక పోయావా? ఇప్పుడది వుద్యోగం చేస్తున్నదని వెంటపడుతున్నావుగానీ" అని ఎత్తి పొడిచాడు.

"ఏడ్చావులే. అది వుద్యోగం చేస్తుందనేగా నీకు రంది పుట్టింది. అంతకు ముందు సావిత్రి నిన్నుమాత్రం అడగలా? నువ్వెందుకు చేసుకోలేదూ! గురివింద సామెతగా వుండే నీ యవ్వారం" అన్నాడు అప్పారావు.

అన్నదమ్ములిద్దరూ ఘర్షణపడుతుండగా వూళ్ళో రైతులు వాళ్ళని శాంత పరిచారు.

"మీలో మీకు తగువులెందుకు? మీ చెల్లెల్ని అడగండి. ఆమె ఇష్టానికి వదలండి" అని సలహా ఇచ్చారు,.

'సరే' అని తలవూపారు అన్నదమ్ములు.

గుంటూరు మార్కెట్ యార్డ్‌లో అన్నదమ్ములు తన్నుకోబోయారనీ, అదీ తన కూతుర్ని కోడలు చేసుకునే విషయంలో అని తెలిసిన సావిత్రి ఆందోళన పడింది.


"మీరిట్లా మాటా మాటా అనుకోవడం బాగాలేదు. మీ ఇద్దరూ బాగా ఆలోచించుకోండి. ఒక మాటమీద వుండండి. ధనాన్ని ఎవరు చేసుకుంటారో మీరే తేల్చుకుని రండి" అని సావిత్రి ఆ భారం అన్నల మీదే వేసింది.

కాని అప్పారావు, పాపారావు తేల్చుకోలేకపోయారు. ధనం మా ఇంటి కోడలు కావాలంటే, మా ఇంట్లో అడుగుపెట్టాలని పోటీలు పడ్డారు.

ఇద్దరి మధ్య తగువులొస్తే పట్టణాల్లోనైతే రౌడీల దగ్గరికో, రాజకీయ నాయకుల దగ్గరికో మధ్యవర్తిత్వం చెయ్యమని వెళ్ళడం రివాజు. వాళ్ళిద్దరి మధ్య పెద్ద తేడాలేదని కొందరు అనడం వేరే విషయం.


పల్లెటూళ్ళోనైతే లోగడ కరణంగారింటికో, మునసబు నాయుడింటికో వెళ్ళేవారు.

రోజులు మారాయి గదా!



## క్రేజీ హీరోయిన్

'దేవదాసు' చిత్రంతో అటు ప్రేక్షకులను, ఇటు చిత్ర పరిశ్రమను తనవైపు తిప్పుకున్న ఇలియానా 'పోకిరి' సూపర్ డూపర్ హిట్‌తో అతి స్వల్ప కాలంలో టాప్‌రేంజ్‌కి దూసుకువెళ్లింది. 'ఖతర్నాక్' కొంత నిరుత్సాహం కలిగించినా 'రాఖీ' విజయంతో మళ్లీ కొత్త ఉత్సాహంతో కెరీర్‌ను మలచుకుంటోంది. సిద్ధార్థ సరసన 'ఆట' చిత్రంలో నటిస్తున్న ఇలియానా 'ఈ చిత్రం నాకు తప్పకుండా మంచి పేరు తీసుకువస్తుంద'ని నమ్మకంగా చెబుతోంది. ఆల్ ద బెస్ట్!



ఇప్పుడు వూరికి సర్పంచే మహారాజు.

అన్నదమ్ములిద్దరూ వచ్చి విషయం చెప్పేసరికి సర్పంచ్ అప్పలస్వామి ఆశ్చర్యం నటించాడు.

"ఏంటేంటి సావిత్రి కూతురు వుజ్జోగం చేస్తోందా? నెలకి ఐదారు వేలు సంపాదిస్తోందా?" అని తనకా విషయం అప్పుడే తెలిసినట్లు డైలాగు వదిలాడు.

"పేరుకి ఐదెకరాల ఆసామినేగాని సాయిబు సంపాదన బూబమ్మ కుట్టుపోగులకు చాలదని, పంట పండితే రేటుండదు, రేటుంటే పంట పండదు. నాకు అన్నీ అప్పులే సామీ! ఏదో ధనం మా ఇంటి కోడలైతే దిగులుండదని పాకులాడుతున్నాను" అని బీదరుపులు అరిచాడు అప్పారావు.

"అక్కడికి నేనేదో డబ్బుల్లో మునిగి తేలుతున్నట్లు మాట్లాడుతున్నావే. నా కొడుకు ట్రాక్టరు కొని తిప్పుతున్నాడనేగా ఏడుపు. బాంకులో అప్పు తీసుకున్న సంగతి ఏం తెలుసు? ఎరువుల కొట్లో బాకీ రెండేళ్ళ నుంచీ పెరుగుతూనే వుంది గాని తరగడం లేదు" అని తన సొద వెళ్ళబోసుకున్నాడు పాపారావు.

అప్పలస్వామికి అంతా అర్థమైంది.

చిద్విలాసంగా నవ్వి తల వూపాడు.

★ ★ ★

"ఏంటయ్యో! సావిత్రి అన్నలిద్దరూ వచ్చారు?" అని అడిగింది అప్పలస్వామి భార్య అనసూయ.

"నీకు తెలిసే వుండాలే. సావిత్రి కూతురు వుద్యోగం చేస్తుందంటగా! నెలకి ఐదారు వేలు సంపాదిస్తోందంట. మావిడికి చేసుకుంటా, మావాడికి చేసుకుంటా అని పోటీలు పడుతున్నారు. డబ్బు మహిమ" అని నవ్వాడు అప్పలస్వామి.

"అవును నాన్నా! తను రోజూ గుంటూరెళ్ళి వుద్యోగం చేసి వస్తుంది. నా బండి ఎక్కవే అంటే నవ్వుద్దిగాని ఆటోలోనే పోతుంది" అన్నాడు నాగరాజు.

"ఏంట్రా? అది నీ బంటి ఎక్కనంటోందా? ఓరి ఎర్రెదవా? ఈ వయసులో ఆడపిల్లని బండెక్కించుకోవడం చేతగాకపోతే నువ్వేం బాగుపడతావురా?" అని కొడుకుని చీవాట్లు వేశాడు అప్పలస్వామి.

"ధనం బాగుంటుందా?" అని ఒక బాణం వేసింది అనసూయ.

నాగరాజు సిగ్గుపడిపోతూ తల వూపాడు.

"నాకంటే ఆ పిల్లే నయమే. సంపాదిస్తోంది. పేరుకి సర్పంచ్‌నేగాని డబ్బేది? పైగా రోడ్డేయించు, బోరి తవ్వించు, బడి పెట్టించు, ఆ తగువు తీర్చు అంటూ జనం సతాయించడం తప్ప ఆదాయమా పాడా?" అని నిట్టూర్చాడు అప్పలస్వామి.

★ ★ ★

సావిత్రి ముందుగా పెద్దన్న అప్పారావు ఇంటికి వెళ్ళింది. అప్పారావు ఎరువు బస్తాలకోసం గుంటూరు బయల్దేరుతున్నాడు.

చెల్లెలే అయినా వెధవ ముండ ఎదురొచ్చిందే అని కాసేపు ఫీలయ్యాడు. పైకి నవ్వు ముఖం పెట్టుకుని "రావే సావిత్రీ! ఏమేవ్ అమ్మాయి వచ్చింది చూడు" అన్నాడు.

"అన్నయ్యా! పదింటికి నువ్వు, వదినా మా ఇంటికి రావాలి" నేల చూపులు చూస్తూ అన్నది సావిత్రి.

"ఏందే ఇశేషం?" అన్నాడు అప్పారావు నవ్వుతూ.

"ధనం పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకుంటున్నాం" అన్నది సావిత్రి.

నెత్తిన పిడుగుపడినట్లు అదిరిపడ్డాడు అప్పారావు.

అప్పారావు పెళ్ళాం సీరియస్సయి పోయి మింగేసేటట్లు చూసింది ఆడబిడ్డని.

"ఐతే చిన్నోడి కొడుక్కిస్తున్నావన్నమాట" తేరుకుని అడిగాడు అప్పారావు.

"కాదన్నయ్యా! అప్పలస్వామి కొడుక్కి..." నసిగింది సావిత్రి.

అప్పారావు అగ్గిమీద గుగ్గిలమయ్యాడు.

"నీ పిల్లనిస్తే నా కొడుక్కివ్వు, లేదా చిన్నోడి కొడుక్కివ్వు, పరాయి వాడికిస్తావా? ఐనా అప్పలస్వామికి బుద్ధుందా లేదా? తగువు తీర్చమని ఎళ్తే అసలుకే ఎసరు పెడ్తాడా?" అని చిందులేశాడు.

"ఇందులో నాదేం లేదు. అప్పలస్వామి కొడుకు నాగరాజుని తప్ప ఎవర్నీ చేసుకోనని అడ్డం తిరిగింది ధనం. మద్దెలో నేనేం జేయను? అప్పలస్వామి తప్పేంది?" అన్నది సావిత్రి.

అప్పారావు ముఖం తుమ తుమలాడుతూనే వుంది.

సావిత్రి చిన్నన్న ఇంటికి బయల్దేరింది.

★

## ఆల్ ఫూల్స్‌డే

ఏప్రిల్ ఫూల్స్‌డే 1564 నుంచి ఆచరింపబడుతోంది. పూర్వం ఏప్రిల్ ఒకటవతేదీ సంవత్సరాది దినంగా ఉండేది. 1564లో జనవరి ఒకటవతేదీ సంవత్సరాది దినంగా నిర్ణయించబడి అదే ప్రతి సంవత్సరం ఆచరింపబడేది. ఈమార్పు జనంలో కంగారు కలిగించింది. ఒకరిని ఒకరు హాస్యం చేసుకోవడం, ఎగతాళి చేసుకోవడం ప్రారంభమయింది. ఒకప్పుడు సంవత్సరాదిగా ఆచరింపబడే ఏప్రిల్ ఒకటవ తేదీన హాస్యంగా గ్రీటింగ్‌లను పంపుకోవడం ప్రారంభించారు. ఏప్రిల్ మొదటిరోజు మీనరాశితో ప్రారంభమవుతుంది. కాబట్టి ఫ్రాన్స్‌లో ఎగతాళి చేయబడ్డ వ్యక్తిని ప్రామిస్సాన్‌డి అన్‌రిల్ అంటే ఏప్రిల్ ఫిష్ అనేవారు. స్విట్జర్లాండ్‌లో ఏప్రిల్ ఒకటిన కొంత మంది బ్రహ్మచారులు వారుప్రేమించిన యువతుల ఇళ్లల్లో చెట్లను నాటుతారు. ఏప్రిల్ ఫూల్ జోక్‌లను బ్రిటిష్‌వారు అమెరికాలో ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రపంచం అంతటా ఏప్రిల్ ఫూల్ జోక్‌లు అందరికీ తెలుసు.

-బద్దిగం

## హేట్రిక్ కథ

క్రికెట్‌లో బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసుకుంటే దాన్ని హ్యాట్రిక్ అంటారని అందరికీ తెలుసు. కానీ క్రికెట్ ఆరంభించిన రోజుల్లో ఇలాంటి ట్రిక్ (ఘనత)ని సాధించిన వారికి హేట్‌ని బహుమతిగా ఇచ్చేవారట. అప్పట్నించి అది హేట్‌ట్రిక్‌గా క్రమేపీ హ్యాట్రిక్‌గా పేరు పొందింది.

-తటవర్తి

